రైతుల పక్షాన కలెక్టర్లు నిలబడాలి

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్

విశాలాంధ్ర – తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో లోని మామిడి రైతుల పక్షాన ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు రైతులకు అండగా నిలబడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటానంటూ పత్రిక ప్రకటనల ద్వారా లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతూ ప్రకటనలు చేస్తున్నప్పటికీ రైతులకు మాత్రం ఏ మాత్రం మేలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పూతలపట్టు పలమనేరు,

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 15 జూన్ 2025

8 పేజీలు

మామిడి రైతులను..

ఆదుకుంటాం

– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర – పాకాల : మామిడి రైతులను తమ ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శనివారం పాకాల మండలంలోని దామల చెరువు మ్యాంగో నగర్ లో మామిడి రైతులు , మామిడి వ్యాపారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రూపాయలు ప్రకటించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు అలాగే ఫ్యాక్టరీ వారు ప్రభుత్వం ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని చెప్పినా నాలుగు రూపాయలకే తమ వద్ద కొంటు న్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అచెన్నాయుడు మాట్లాడుతూ మామిడి ధరలు పతనమైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేనప్పటికీ మామిడి రైతులను ఆదుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కిలో మామిడికాయలకు నాలుగు రూపాయలు అందజేస్తు న్నారని ఈ విషయాన్ని రైతులు గుర్తుంచుకోవాలన్నారు. 5.5 లక్షల హెక్టార్లలో తోతాపూరి రకం మామిడి సాగులో ఉన్నదని ఇది కేవలం గుజ్జు పరిశ్రమకు మాత్రమే ఉపయోగపడుతుందని రైతుల సంక్షేమం దృష్టిలో

2లో



వచ్చిందయ్యా.. వయ్యారి

- పొలాల్లో ఏపుగా పెరుగుతున్న వయ్యారి భామ కలుపుమొక్క
- అతిప్రమాదకరమైన పుష్పజాతి
- భూసారం పీల్చేస్తున్న వైనం
- ఆందోళనలో అన్నదాత

విశాలాంధ్ర – వెదురుకుప్పం:

వచ్చిందయ్యా.. వయ్యారిభామ. అతిప్రమాదకరమైన పుష్పజాతి మొక్క ఇది. ప్రజలు,పశువుల ఆరోగ్యం పై దుష్ప్రభావాలు చూపుతున్న మాయదారి మొక్కపంట భూముల్లో సారాన్ని పేల్చేసి దిగుబడి గణనీయంగా పడిపోవడానికి కారకం అవుతున్న పరిస్థితి పై విశాలాంధ్ర ప్రత్యేక కథనం.

మాయదారి మొక్క విస్తరణ ఎలాగంటే...చిత్తూరు జిల్లా లో మాయదారి వయ్యారిభామ కలుపు మొక్కల విస్తరణ అన్నదాతకు ఆందోళనకరం గా మారింది.విదేశాల నుంచి దశాబ్దాల కాలం ముందే ఆహారధాన్యాల దిగుబడి ద్వారా మాయదారి వయ్యారి భామ విత్తనాలు వచ్చి అన్ని ప్రదేశాల్లో దావణం లా వ్యాపించి పొలాల్లో విస్తరించిందని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

2

యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

– యోగా దినచర్యలో భాగం కావాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

2లో

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం హైవే పనుల కొరకు వినియోగిస్తున్న ఖాళీ టిప్పర్ ఏపీ 39 టి యు 5500 గుద్దడంతో మహమ్మద్ సమద్ (25) రఫీక్ (25) అక్కడకక్కడే మృతి చెందగా బాబా (25) ప్రాణాపాయ స్థితిలో 108 సహకారంతో కుప్పం పి ఇ ఎస్ హాస్పిటల్కు తరలించడం జరిగినది. మృతదేహాల వద్ద భార్య పిల్లలు బంధువుల రోదనలతో హెూరెత్తింది తీర్థం చెరువు దర్గా సమీపంలోని మలుపు వద్ద అతివేగంతో వస్తున్న ఖాళీ టిప్పర్ అదుపుతప్పి వీరిని గుద్దడంతో ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలియజేస్తున్నారు. ములభాగల్ నుండి వచ్చేటప్పుడు రోడ్డు ఎక్కువ వాలుగా ఉంటుంది, ఇక్కడ

2లో

వచ్చిందయ్యా..వయ్యారి

(మొదటి పేజీ తరువాయి) పంటల పై ప్రభావం ఇలా..వయ్యారి భామ అనేది పంటల సాగులో అతి ప్రభావం చూపి పొలాల్లో సారాన్ని పీల్చేసి పంట దిగుబడులలో 40 శాతం తగ్గించేస్తున్న పరిస్థితి.ప్రధానంగా వేరుశనగ, మొక్కజొన్న,మల్బరీ, పూలతోటలు, కూరగాయల తోటలలో ఎక్కువగా మొలకెత్తి విస్తరిస్తున్నాయి.పంటకు అందాల్సిన నత్రజని,పోషక విలువలు,సూక్ష్మ దాతువులు తగ్గించేస్తోంది.ఈ మొక్క ప్రసరించే రసాయనాల వల్ల పంటల పెరుగుదల పై తీవ్ర ప్రభావం చూపుతోంది.వయ్యారి భామ చెట్టు పక్వానికి వచ్చాక వాటి విత్తనాలు చిన్నవిగా ఉండడం వల్ల సుమారు మూడు కిలోమీటర్ల వరకు విస్తరించి మొలకెత్తే అవకాశం ఉంది.ఈ మొక్క పుష్పాల నుంచి వచ్చే రేణువుల వల్ల టమోటా,వంకాయ,మిరప మొక్కలపై పడితే వాటి పూత,పిందెలు రాలిపోయే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. మనుషులపై తీవ్ర ప్రభావం ఇలా..ప్రమాదకారి మొక్క వల్ల మనుషులకు ప్రాణాంతకమైన సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి.ఇందులోభాగంగా ఎగ్జిమా,హై ఫీవర్,ఉబ్బసం,బ్రాంకైటిస్ వ్యాధులు వస్తాయి.ఈ మొక్క ఆకులు చర్మానికి తగిలితే తామర వస్తుంది.పొలాల్లో పని చేసే రైతులకు చర్మ,శ్వాసకోశ సంబం ధిత వ్యాధులు సంక్రమిస్తాయి.దురదలు,తుమ్ములు,మచ్చలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. పశువులపై ప్రభావం ఎలాగంటే..ఈ ప్రమాద కారక మొక్క పశువులకు తగలడం వల్ల వెంట్రుకలు రాలిపోవడం,హైపర్ టెన్షన్ పెరుగుతుంది.ఈ మొక్కను గడ్డితోపాటు తిన్న ఆవుల పాలు తాగిన వారికి జ్ఞాపకశక్తి తగ్గుతుందని వైద్యాధికారులు చెబుతున్నారు.అంతే కాదు పరిజీనియం ,హైస్టరీన్, హామోనిన్, ఎంట్రాసిన్ అనే ప్రాణాంతక రసాయనాలు విడుదల చేస్తాయి.వీటిని తిన్న పశువులకు జీర్ణక్రియ, కిడ్నీ, లివర్, అన్నవాహిక,శ్వాస క్రియలు దెబ్బతిని పశువులు మృత్యువాత పడే అవకాశాలు ఉన్నాయని పశువైద్యులు చెబుతున్నారు.నివారణ పద్ధతులివే..పంటసాగులో మొలిచిన వయ్యారి భామ మొక్క పూత పూయక ముందే వేర్లతో సహ పీకి బురదలో తొక్కేయాలి. తర్వాత నీరు పెడితే పచ్చరొట్ట గా మారి ఎరువుగా తయారవుతుంది.పూతదశలో ఉన్నట్లయితే వేర్లతో పీకేసి నిప్పు పెట్టాలి.దానినుంచి వచ్చే పొగకు దూరంగా ఉండాలి.ప్రధానంగా తంగేడు చెట్లున్న చోట ఈ మొక్క మొలవదని శాస్త్రీయంగా నిరూపించినట్లు చెబుతున్నారు. వయ్యారి చెట్టును నిర్మూలించే శక్తి తంగేడు మొక్కకు మాత్రమే ఉంటుందని విస్తరిస్తున్న పరిస్థితి.పొలాల వద్ద, గట్లమీద బంజరు భూముల్లో తంగేడు చెట్లను తొలగించకూడదని అంటున్నారు. ఈ మొక్క కలుపు దశకు రాకముందే 10 లీటర్ల నీటికి 5 కిలోల ఉప్పు ద్రావణం పిచికారీ చేస్తే అదుపు చేయొచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

మామిడి రైతుల ఆవేదన

(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు జీడీ నెల్లూరు ఎమ్మెల్యేలు అదేవిధంగా కలెక్టర్లు సమావేశమై మామిడి రైతులకు ప్రభుత్వం నాలుగు రూపాయలు, యాజమాన్యం ఎనిమిది రూపాయలు చొప్పున మొత్తం 12 రూపాయలు ఇస్తామని ప్రకటన చేసినప్పటికీ కిందిస్థాయి అధికారులు ఆ నిబంధనలు అమలు చేసే దాంట్లో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపణ చేశారు. ప్రస్తుతం రైతులు ఫ్యాక్టరీల వద్దకు సరుకు తీసుకొని పోతే ఐదు రూపాయల నుండి ఆరు రూపాయల వరకు బేరలాడుతున్నారు. అక్కడే ఉన్న అధికార యంత్రాంగానికి తెలియపరిచినప్పటికీ కేవలం ప్రభుత్వం చెప్పిన నాలుగు రూపాయలకు సంబంధించి మాత్రమే మేము మాట్లాడుతామని అధికారులు చెప్పడం సిగ్గుచేటని ఆయన అన్నారు. గత నాలుగు రోజులుగా జిల్లాలోని మామిడి రైతులతో చర్చించి ఫ్యాక్టరీల వద్ద విచారించగా ఏమాత్రం కూడా ప్రభుత్వం చెప్పిన దానికి ఎక్కడ పొంతనలేదని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని దామలచెరువులో నాలుగు రూపాయలకు కొనుగోలు చేసిన పరిస్థితి కూడా ఉందని వీటన్నిటిపై అక్కడే ఉన్న వీఆర్వోలు నోరు మెదపడం లేదని ఇదే గనక కొనసాగితే రైతుల కండగా సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు హెచ్చరిక జారీ చేశారు.

ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి) వాహనాలు అతివేగంగా వస్తుంటాయి. దర్గా చెరువు సమీపంలో యూటర్న్ కావడం వలన వాహనాలు అదుపుతప్పుతాయి, దీన్ని గమనించని టిప్పర్ డ్రైవర్ అతివేగంగా రావడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. తీర్థం పంచాయతీ కేంద్రంలో గతంలో సిమెంటు రోడ్డును వేయడం జరిగినది, అవి బ్రేక్ కొట్టినప్పుడు జారే విధంగా తయారైనాయి, ఒక్క స్పీడ్ బ్రేకర్ కూడా లేదు, ఈ కారణం చేత ఈ ప్రదేశాలలో అప్పుడప్పుడు ప్రమాదాలు జరుగుతుంటాయి. ఇప్పుడు మాత్రం ఈ ప్రమాదం అతివేగం వల్ల జరిగినట్లు పంచాయతీ కేంద్రంలోని ప్రజలు తెలియజేస్తున్నారు. మరణించిన వారి బంధువులు తమకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు సబ్ ఇన్స్పెక్టర్ పరుశురాముడు నిర్లక్ష్యంగా బండిని నడిపి ప్రమాదానికి కారణమైన వారిని శిక్షించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. టిప్పర్ డ్రైవర్ ఒనరు పరారీలో ఉండడం చేత వారిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని బైరెడ్డిపల్లి పోలీసు వారు తెలియజేయడం జరిగినది.

ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి) ఉంచుకొని ఫ్యాక్టరీ యాజమాన్యం సహకరించాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టాలని చూస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం తో పాటు ఇతర దేవాలయాలలో అన్నదానంతో పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడం తో ఆయన పరిశీలిస్తామని తెలిపారని ఇది కార్యరూపం దాలిస్తే మన రాష్ట్రంలో పండిన మామిడి మన రాష్ట్రానికే సరిపోతుందని దీని ద్వారా రైతుల కష్టాలు తీరుతాయన్నారు. అంతకుమునుపు మాట్లాడిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల మోహన్ గుజ్జు ఫ్యాక్టరీలు ఎనిమిది రూపాయలకు మామిడికాయలు కొనుగోలు చేయాలని చెప్పినా కొన్ని ఫ్యాక్టరీలు నాలుగు రూపాయలకే రైతుల వద్ద కొంటున్నాయని దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ప్రోత్సాహంతో దళిత రైతులు సైతం విస్తారంగా మామిడి తోటల పెంపకం చేపట్టారని ఒకసారి మామిడి నాటాక 15 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వరకు రైతులకు ఆదాయాన్నిస్తాయని కావున మామిడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలు రచించాలన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మూడు ఫ్యాక్టరీలు సిండికేట్గా ఏర్పడి ధరలు తగ్గించి రైతుల వద్ద దోచుకుంటున్నాయని అంతేకాకుండా బరితెగించి మామిడి ఎగుమతులను సైతం అడ్డుకొంటూ రైతులను బెదిరిస్తున్నాయని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు మాట్లాడుతూ మన రాష్ట్రంలోని మామిడి గుజ్జు ఎగుమతి చేసే రష్యా ,ఉక్రయిన్ లలో యుద్ధ పరిస్థితులు నెలకొనడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని దీనికోసం ఇతర దేశాలకు ఎగుమతి చేసే విధంగా కేంద్ర విదేశాంగ శాఖతో మాట్లాడినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు మరియు ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇందిరా మైదానం ఇండోర్ మల్టీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహాచారి, పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడిచిన మే 21 నుంచి జూన్ 21 తారీకు వరకు యోగాంధ్ర క్యాంపెన్ లో భాగంగా జూన్ 21న ప్రధానమంత్రి విశాఖపట్నం రానున్నారని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా మూడు వారాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్స్ ని ప్రతి విలేజ్ వార్డ్ లో ఉన్నటువంటి అందరిని కూడా మనము ప్రజల్ని రిజిస్ట్రేషన్ చేసి వాళ్ళని సుమారుగా జిల్లాలో 6200 వెన్యూలను గుర్తించి అక్కడ మనము ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. 14న పెద్ద ఎత్తున 21 తారీకు రిహార్ సెల్ కార్యక్రమం కింద 20న జిల్లాలో రెండు 6200 వెన్యూలను నియోజకవర్గం, జిల్లా పరిధిలో యోగా కార్యక్రమాలను యోగా ప్రోటోకాల్ కూడా ఆచరించడం జరిగింది అని తెలిపారు. పెద్ద ఎత్తున అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల పిల్లలు అందరు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొననున్నారని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో సుమారుగా 9 లక్షలు సిటిజన్స్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. ఇప్పటికే మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యమైన ప్రదేశాలలో యోగ నిర్వహిస్తున్నామని చంద్రగిరి కోట, అదేవిధంగా అతి త్వరలోనే శ్రీకాళహస్తి టెంపుల్, పులికాట్ సరస్సు, శ్రీహరి కోట దగ్గర కూడా చేయబోతున్నామని, ఈ వారంలోనే సెలబ్రిటీస్ అందరితో కూడా తిరుపతి పట్టణంలో 5000 మందితో యోగ ఆచరించడం జరుగుతుందని తెలిపారు. యోగాంధ్ర లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టూరిజం ఆర్డీ రమణ ప్రసాద్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద

డాక్యుమెంట్ రైటర్లదే హవా

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్స్ లదేనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లు, ప్లాట్లు, భూములు రిజిస్ట్రేషన్ లో డాక్యుమెంట్ రైటర్ల పాత్ర కీలకపాత్ర వహించి ప్రజలనుంచి ముక్కుపిండి అధిక రుసుం వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న 90 శాతం పని ఈ డాక్యుమెంట్ రైటర్ల వద్ద అయిపోతున్నట్లు సమాచారం. ప్రతి దానికి ఓ రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. డాక్యుమెంట్ తయారు చేయడానికి కొంత, సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి ఇంకొంత వసూలు చేస్తున్న పరిస్థితిని బహిర్గతం చేయలేక మనపని అయితే చాలు అంటూ ఎవరికి వారు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నట్లు సమాచారం. డాక్యుమెంట్ రైటర్ల ద్వారానే వెళ్తే రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులువుగా పూర్తవుతుంది లేకుంటే సాంకేతిక సమస్యలు ఉన్నాయని రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆలస్యం అవుతున్న పరిస్థితి. సామాన్య ప్రజలకు దేనికి ఎంత ఫీజు ఉంటుందో తెలియక ఇబ్బంది పడుతున్న పరిస్థితి.

నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం చిలకావారికండ్రిగకు చెంది న వెంకటమ్మ అనే నిరుపేద మహిళకు శనివారం జనసేన నేతలు ఒక నెలకు సరిపడే బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. వెంకటమ్మ పేదరికం తో బాధపడుతుండటంతో ఈ సరుకులు అందించినట్లు జనసేన నేతలు ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జి పేట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మణి, పేట చిరంజీవి, లోకేష్, మునిచంద్ర,చందు,వీరమహిళలు శారద, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాద మృతులకు నివాళి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: అహ్మదా బాద్లో గురువారం జరిగిన విమాన ప్రమాద దుర్ఘటనలో మృతి చెందిన వారికి ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో స్థానిక పెండ్లిమండపం వద్ద శనివారం నివాళులు అర్పించారు. జనసేన ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ విమాన ప్రమాద ఘటన యావత్ దేశాన్ని శోకసంద్రంలో ముంచిదన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి జనసేన తరపున తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. విమాన ప్రమాద కారణలపై సమగ్ర విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు నష్టపరిహారం, సహాయం అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడుమిన్నల రవి, జనసేన నాయకులు కుమార్, మహేష్, గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, చంద్ర, చిరంజీవి, మణి, మహేష్, రాఘవ, సురేష్, మహిళా నాయకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె,మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఓంశ్రీ సాయిరాం వృద్ధాశ్రమం నందు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలుగా మెడనూరు సురేష్ రెడ్డి , శాంతి దంపతులు వ్యవహ రించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి నెల రెండోవ శనివారం క్రమం తప్పకుండా వృద్ధాశ్రమంలో తమ సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దాతల సహకారం మరువలేని దన్నారు.ప్రతి ఒక్కరు సేవా దృక్పధాన్ని అలవరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు , కరిముల్లా, ప్రభాకర్, కె.ఆర్.ఎం, పెంచలయ్య , యశ్వంత్, విజయ్, మునిప్రసాద్ , కృష్ణారెడ్డి , కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి వ్యవసాయశాఖ అధికారిణిగా మమతారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండల వ్యవసాయశాఖ అధికారిణిగా జీఆర్ మమతారెడ్డి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈమె అన్నమయ్య జిల్లా కలికిరి నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో ఈమె శ్రీకాళహస్తిలో ఏఈవోగా పని చేశారు. పదోన్నతిపై వెళ్లి... మళ్లీ శ్రీకాళహస్తికి వచ్చారు. కాగా ఇక్కడ మండల వ్యవసాయశాఖ అధికారిగా పని చేస్తున్న సుధాకరరెడ్డిని చిత్తూరుకు బదిలీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు వ్యవసాయాల్లో సూచనలు సలహాలు అందిస్తామన్నారు. అదేవిధంగా విత్తనాలు ఎరువులు, సకాలంలో అందించి రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

సమాజసేవలో ముందుండాలి

రక్తదాన శిబిరంలో చంద్రప్ప

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని బీజేపీ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రప్ప అన్నారు. శనివారం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రపంచ బ్లడ్ డొనేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు 26మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. అంతే కాకుండా రక్తదానం చేయడం వలన కొత్తరక్తం చేరి మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. స్ట్రెంత్ జిమ్ క్లబ్ నిర్వాహకులు జయదేవ్, సందీప్ ఆద్వర్యంలో తరుణ్, జస్వంత్, చరణ్, సాయి తదితరులు రక్తదానం చేశారు. అదే విధంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు కోగిలి మునిచందు కూడా రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ నేటి యువతలో రక్తదానం వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలన్నారు. అనంతరం రక్తదాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మురళీకృష్ణ, మధు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంగనీరు అందించడానికి ఉపకాలువలు ఏర్పాటుచేయండి

- తెలుగు గంగ సిఈకి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విన్నపం

విశాలాంధ్ర - సత్యవేడు: సాయి గంగకాలవ పరివాహక ప్రాంతాల్లో అవసరమున్న చోట పంట పొలాలకు నీరు అందించడానికి ఉపకాలవలు ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గంగా ఉన్నతాధికారులకు విన్నవించారు. శనివారం తెలుగు గంగ చీఫ్ ఇంజనీర్ ఎంఎల్ఎన్. వరప్రసాద్, ఈఈ రత్నాకర్ రెడ్డి,తమిళనాడు గంగ ఈఈ మహేంద్రన్ తదితరులు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో కలిసి ఆంధ్ర సరిహద్దు తొండుగులి వద్ద గంగ జీరో పాయింట్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పలు సమస్యలను చీఫ్ ఇంజనీర్ వరప్రసాద్ దృష్టికి తెచ్చారు.గంగ కాలవ తీసి దాదాపు మూడు దశాబ్దాలు దాటిన దీని ద్వారా రైతులకు నీరు అందించలేకపోతున్నామన్నారు.తద్వారా సాగునీరు ఇక్కట్లతో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నట్టు గుర్తు చేశారు.అందుకొని సప్లై ఛానల్ ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.గతంలో సాయి గంగ కాలువ గట్టుకు అసంపూర్తిగా నిలిచిపోయిన తారు రోడ్లను పూర్తిచేయాలని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పరమశివం విన్నవించారు.ఇప్పటికే కొన్ని చోట్ల వేసిన తారు రోడ్లు దెబ్బతినిందన్నారు.వరదయ్యపాలెం మండలం సిఎల్ఎన్ పల్లె వద్ద ప్రధాన గంగ కాలువకు లాక్ ఏర్పాటు చేస్తే దాదాపు 10 గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందని రైతు రవి రెడ్డి విన్నవించారు.ఈ నేపథ్యంలో సమస్యలపై గంగ చీఫ్ ఇంజనీర్ వరప్రసాద్ సానుకూలంగా స్పందించారు.గంగ కాలవకు సప్లై ఛానల్ ఏర్పాటు,కాలువ గట్టుపై తారు రోడ్లు నిర్మాణం,సత్యవేడు పట్టణం ఆర్టీసీ గ్యారేజ్ రోడ్డు,సుబ్రమణ్య స్వామి ఆలయం వద్ద బలహీనపడిన వంతెనలు, గంగ కాలవలో పూడికతీత వంటి పనులు సంబంధించి ప్రతిపాదనను సిద్ధం చేసి పంపాలని ఈ సందర్భంగా గంగ సిఈ వరప్రసాద్ తెలుగు గంగ డిఈ శ్రీహరిని ఆదేశించారు.అలాగే శిధిలావస్థకు చేరుకున్న గంగ అతిథి భవనం బాగు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు.తదనంతరం చీఫ్ ఇంజనీర్ వరప్రసాద్ గంగ అధికారులతో కలిసి జీరో పాయింట్ వద్ద తమిళనాడుకు పరవళ్ళు తొక్కుతున్న గంగ ప్రవాహాన్ని అడిగి తెలుసుకుని అక్కడ రెండు పక్కల కాంక్రీటు పటిష్టతను పరిశీలిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇళంగోవన్ రెడ్డి,పద్దురాజు, శ్రీనివాస్ యాదవ్,యుగంధర్ రెడ్డి,లోకయ్య రెడ్డి,శశి మోహన్ నాయుడు ,ప్రభాకర్ రెడ్డి,ఎంపీటీసీ సెల్వ కుమార్, వెంకటేశులు,ఎస్ఎం సురేష్,శివానందం,బిజెపి నాయకుడు మునికృష్ణయ్య, గంగ ఏఈ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నుండి ప్రపంచ రక్త దానం దినోత్సవం సందర్భంగా వైద్యులు , బ్లడ్ బ్యాంక్స్ సిబ్బంది పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సూపర్నిడెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో రక్తం ఎంతో అవసరమని, రక్త దానం చేయడం వల్ల ఇంకొక ప్రాణం కాపాడవచ్చు అన్నారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి, డాక్టర్ రాజా,మయూరి శ్యామ్ యాదవ్ , వైద్య సిబ్బంది, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ,తదితరులు పాల్గొ న్నారు.

జానికాపురంలో నేడు

ఉచిత కంటి, దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం జానికాపురం గ్రామంలో జూన్ 15వ తేదీన ఉచిత, కంటి దంత వైద్య శిబిరం నిర్వహించనున్నారు .శ్రీఅంకాలమ్మ పరమేశ్వరి కొలుపును పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్టు నిర్వాహకులు ప్రతాప్ నాయుడు చెప్పారు.ఇందులో భాగంగా శ్రీఅంకాలమ్మ పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు ఉచిత,కంటి దంత వైద్య శిబిరం జరగనుంది. నాగలాపురం వైద్యులు డాక్టర్ రామచంద్ర చేతుల మీదుగా వైద్య శిబిరం ప్రారంభం కానుంది. ఆధ్యాధునిక పరికరాలతో డాక్టర్ ముత్యాల చిన్ని కృష్ణుడు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుపతి అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుమంత్,చెన్నై దంత వైద్యశాల వైద్యురాలు డాక్టర్ భానుప్రియ వైద్యుల బృందం శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేయనున్నారు.స్థానికులతో పాటు సమీప గ్రామ స్తులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.శ్రీఅంకాల పరమేశ్వరి కొలుపు సందర్భంగా జూన్ 17వ తేదీన చెన్నై రిథమ్ సినీ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో మ్యూజికల్ నైట్ హంగామా కార్యక్రమం జరుగుతుందన్నారు.

భరద్వాజ తీర్థంలో..

హెూంగార్డ్స్ పెట్రోలింగ్

ముక్కంటి భక్తులు హర్షం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న భరధ్వాజతీర్థం (లోబావి)లో ఆలయంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ నిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ముక్కంటి ఆలయానికి వచ్చే భక్తులతో పాటు స్థానికులు నిత్యం ఆహ్లాదకర వాతావరణంలో గడపడానికి భరద్వాత తీర్థానికి పక్కనే ఉన్న గంగాసదన్ ,కైలాస సదన్ లో బస చేయడానికి ముక్కంటి భక్తులు వస్తుంటారు. ఇక్కడ కొండలు, పచ్చని చెట్ల మధ్య లోబావి ఎంతో ఆహ్లాదకర వాతావరణం నెలకొని ఉంటుంది. ఏడాదికి ఒక సారి శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున ఇక్కడి శివాలయంలో పూజలు నిర్వహిసుతటారు. స్వామి అమ్మవార్లను ఇక్కడికి వేంచేపు చేసి ప్రత్యేకపూజలు నిర్వహిస్తుంటారు. ఇక స్థానికులు ఉదయం, సాయంత్రం కోనేరు చుట్టూ వాకింగ్ చేస్తుంటారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయానికి చెందిన గోశాల కూడా ఈ ప్రాంతంలోనే ఉంది. దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కైలాసకొండలు, లోబావి హరితాభివృద్ధి పథకం కింద పచ్చదనం కోసం ఎంతో కృషి చేశారు. నాటి ఆయన కృషి ఫలితంగానే ఇక్కడ పచ్చదనం నిండి ఉంది. ఈ నేపథ్యంలో భక్తులు, స్థానికులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. వారి భద్రత కోసం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు ఈవో బాపిరెడ్డి ఆదేశాలతో హెూంగార్డ్లు ఆలయ బ్యాటరీ వాహనంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఆలయానికి వచ్చే ప్రధాన సన్నిధి వీధి, గాలిగోపురం, నో పార్కింగ్ లో వాహనాలు పెట్టకుండా ముక్కంటి ఆలయ హెూంగార్డ్ సిబ్బంది భక్తులు, స్థానికులకు పలు సూచనలు ఇస్తున్నారు. దీంతో హెూంగార్డ్లు పెట్రోలింగ్ నిర్వహించడంపై స్థానికులతో పాటు ముక్కంటి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి.. అనాధలైన పిల్లలు

విశాలాంధ-చిత్తూరు: జిల్లా కేంద్ర మైన చిత్తూరు నగరం బెంగళూరు చిత్తూరు హైవే లోని బాన్స్ హెూటల్ వద్ద మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దంపతులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఐరాల మండల పరిధిలోని మామిడిగుట్టపల్లికి చెందిన రాజేష్, పూర్ణిమ దంపతులు తన కుమారునితో కలిసి మూడు రోజుల క్రితం చిత్తూరు బ్యాన్స్ హెూటల్ నందు గల హైవే వద్ద ద్విచక్ర వాహనంతో వెళ్తున్న సమయంలో లారీ ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రాజేష్ రెండు రోజుల క్రితం స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా, గత రాత్రి రాణిపేట సిఎంసిలో చికిత్స పొందుతున్న పూర్ణిమ మరణించింది. కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాధల య్యారు. రెండు రోజుల వ్యవధిలో దంపతులు చనిపోవడంతో, కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అందరూ శోకసంద్రం లో మునిగిపోయారు. తల్లిదండ్రుల మృతితో అనాధలైన చిన్నారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బంధువులు గ్రామస్తులు కోరుతున్నారు.

యోగాతో ఆరోగ్యానికి యోగం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగాంధ్రలో భాగంగా మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు పాఠశాల ఆవరణలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు దాసు విద్యార్థులు, ఉపాధ్యాయులతో యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రతి రోజూ యోగా చేయడం వల్ల మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని మన దినచర్యలో భాగంగా యోగాని చేర్చుకోవాలన్నారు. యోగాతో ఆరోగ్యానికి యోగం, మన ఆరోగ్యం మన చేతుల్లో అలవర్చుకోవడానికి దోహదపడుతుంది రోగాంధ్రా నుండి యోగా ఆంధ్రాకి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, నాదెండ్ల మురళి, సెక్రటరీ నందిని, సచివాలయ ఉద్యోగి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనం మా బిడ్డల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని టిడిపి నాయకులు మధు సుధన్ రాయల్ ఆధ్వర్యంలో ఆయన నివాసం నందు విద్యార్థులకు తల్లికి వందనం పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినందుకు విద్యార్థుల తల్లులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు శనివారం రోజున పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులు మాట్లాడుతూ గతంలో మా ఇంటిలో ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉంటే అమ్మ ఒడి పథకం ఒక విద్యార్థికి మాత్రమే వర్తించేదన్నారు ఇప్పుడు అలా కాకుండా మాకు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్కరికి 15 వేల రూపా యలు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవడం జరిగిందన్నారు దీనితో మా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నూరుల్లా అనిల్ రాయల్ జగదీష్ సయ్యద్ నూర్షి పర్వేజ్ అప్రోచ్ ముబారక్ అల్తాఫ్ గంగాధర సిద్దన్న శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యామ్‌ల నిర్మాణాన్ని చేపట్టాలి

వెంటనే పనులు జరిగేలా చూడాలి

ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పలమనేరు: కౌండిన్య నది పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్ ల నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పలమనేర్ లోని తన కార్యాలయంలో శనివారం ఇరిగేషన్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కౌండిన్య పరివాహక ప్రాంతంలో 4 చెక్ డ్యామ్ లకు మరమ్మతులు, 7 కొత్త చెక్ డ్యామ్ ల అవసరం ఉందని గతంలో గుర్తించి మొత్తం 11 చెక్ డ్యామ్ కొరకు ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని ఆ పనులు ఏ మేరకు జరుగుతున్నాయని డిఈ చొక్లా నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కైగల్ ప్రాజెక్టు, గంగన్న శిరస్సు ప్రాజెక్టు ఏ స్టేజ్ లో ఉంది ఏవైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేస్తే ప్రభుత్వం తో చర్చించి సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపుతామన్నారు. ఇక అదేవిధంగా ఈ మధ్య పలమనేరులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా అందిన బైరెడ్డి పల్లిలో 31 చెక్ డ్యామ్ పనులకు గాను పంపిన ఎస్టిమేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరోవైపు గంగవరం మండలం అటుకురాళ్ల పల్లి లో చెరువు కట్ట మరమ్మతులు చేయాలని అధికారులు తెలియజేయగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఇప్పటిదాకా నిర్దేశించుకున్న పనులన్నీ త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఈ లక్ష్మి నారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి, రమేష్ తదితరులున్నారు.

మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారిద్దాం

విశాలాంధ్ర-చంద్రగిరి: కాలష్యాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టి. సుబ్రహ్మణ్యం యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం భారతీయ జనతా పార్టీ చంద్రగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో చంద్రగిరి ఎంఆర్ఓ ఆఫీస్ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రమణ్య యాదవ్ పాల్గొన్నారు. జిల్లా ప్రదాన కార్యదర్శి కె.వెంకటముని పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ఎక్కడ చూసినా శబ్ద కాలుష్యం వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యం ఇలా కాలుష్యంతో కూడినటువంటి వాతావరణంలో ప్రజలు నివసిస్తున్నాము కావున అందరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకుందామని తెలిపారు. ఈ మొక్కలు నాటు కార్యక్రమం చంద్రగిరి మండలంలోని అన్ని పోలింగ్ బూత్ స్థాయిలో మొక్కలు నాటు కార్యక్రమం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సక్కూరు మునిగంగి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఇందుశేఖర్, సీనియర్ నాయకులు దొరస్వామి, నాయకులు నవీన్ కుమార్ రెడ్డి, దొరసామి నాయుడు, మోహన్ రాజు, మహిళా మోర్చా సీనియర్ నాయకులు లక్ష్మీదేవి, ఏ ఆర్ ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకి స్వాగతం పలికిన నాగేశ్వర్ రాజు

విశాలాంధ్ర-కార్వేటి నగరం: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుని చిత్తూరులో శనివారం చిత్తూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర రాజు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మామిడి రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

తేనెటీగల దాడితో ఉపాధి కూలీలకు అస్వస్థత

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం మదనంబెడు అటవీ ప్రాంతంలో ఉపాధి కూలీలపై తేనెటీగలు దాడి చేయడంతో పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఉపాధి పనులు కోసం శనివారం ఉదయం అడవిలోకి వెళ్లారు. ఈ నేపథ్యంలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలపై ఒకసారిగా తేనెటీగలు దాడి చేసాయి. దీంతో ఉపాధి కూలీలు సంఘటన స్థలం నుంచి పరుగులు తీశారు. అప్పటికే తేనెటీగల దాడితో దాదాపు 6 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వైద్య చికిత్స కోసం సత్తిగాడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్య శాలకు వారిని తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం నలుగురు కూలీలను ఇంటికి పంపించారు. అయితే తేనెటీగ దాడితో పరిస్థితి విషమించిన ఉపాధి కూలీలు గోపి, సుజాత దంపతులకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో బంధువులు పాదు కూలీలు గోపి, సుజాత ఇరువురిని తమిళనాడు తిరువళ్లూరు ఆసుపత్రికి తరలించడం జరిగింది. దీంతో వారికి అక్కడ వైద్యం కొనసాగుతుంది. ఉపాధి కూలీలను ఆస్పత్రికి తరలించారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తేనెటీగ దాడిలో అస్వస్థకు గురైన ఉపాధి కూలీలకు తక్షణమే వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం మంజూరుకు చొరవ చూపాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

అరవ బాలాజీకి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ శనివారం పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య మరియు రూరల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మోహన్ మేస్త్రి, ఈశ్వర్ నాయుడు, మహేష్, శరవణ, గణేష్, మునేంద్ర, కుమార్, అశోక్, ఉమా శంకర్ తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జీవితంలో యోగ ఒక భాగం: తహసిల్దార్ శ్రీదేవి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రతి వ్యక్తికి నిత్యజీవితంలో యోగా ఒక భాగం కావాలి యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తహసిల్దార్ శ్రీదేవి పేర్కొన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఎం సుధాకర్ నాయుడు సారధ్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయుడు కె రమణయ్య ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారులు కే రవీంద్రనాథ్, ఆవల ముని సుబ్రహ్మణ్యం ల అధ్యక్షతన యోగాంధ్ర పై సన్నద్ధ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎం వెంకటరత్నమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా జరుపుకోవడం జరుగుతుం దన్నారు. ఈ ఏడాది జరిగే 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మన రాష్ట్రంలోని విశాఖపట్నం నందు జరుపుకోవడం ఒక ప్రత్యేకతను నెలకొల్పునున్నారు. అందులో భాగంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతి జిల్లాలో మండలాలలో గ్రామాలలో, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మనం ప్రారంభించి వదిలేయకుండా ప్రతినిత్యం యోగా కార్యక్రమాన్ని దినచర్యలో భాగంగా అలవాటుగా మార్చుకోవాలని చెప్పారు.పిల్లలకు చిన్నప్పటినుండి అలవాటుగా మారుతుందని తెలిపారు. తద్వారా మీ ఆరోగ్యం, మీ కుటుంబం, సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. యోగా కార్యక్రమం మండల కేంద్రంలోని సచివాలయం లో అనేక ప్రభుత్వ పాఠశాలలో జరిగాయి. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తోన్నాటి సుబ్రహ్మణ్యం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీ ఉప సర్పంచ్ కేఎం రాజా, వెలుగు ఏపిఎం మునెయ్య, సురేష్ నాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు మస్తాన్, సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: గంగవరం మండలం గుండుగల్లు దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామ దళితులు, పలమనేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మానవ హక్కుల నాయకులు డివి మునిరత్నం, సోమరాజు, సరస్వతి, బాధితులు మాట్లాడుతూ దళితులను కొట్టి గాయపరచిన విషయంపై పోలీసులు కేసు నమోదు చేసినా దాడికి బాధ్యులైన అగ్రకులస్తులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేసును నిర్లక్ష్యం చేసే కొద్దీ అగ్ర కులస్తులు తన రాజకీయ, ధన, కుల బలాలను ప్రయోగించి కేసును నీరు గార్చే ప్రయత్నం చేస్తారని గుర్తు చేశారు. దళితులపై అగ్రకులస్తులు దాడి చేసిన ప్రతి కేసులోను దళితులు బిక్కగాళ్ళులాగా అడుక్కొని కేసు నమోదు చేసుకునే పరిస్థితులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు ఆత్మ అభిమానం, ఆత్మగౌరవంతో బతకాలని చట్టాలు ఉన్నప్పటికీ అగ్రకుల పెత్తందారులు, వారికి తోడు ప్రభుత్వ అధికారులు వాటిని తుంగలో తొక్కి దళితులు మనోభావాలు దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. గుండుగల్లు దళితులు ఇప్పటికీ ధైర్యముతో గ్రామంలో తిరగలేక ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారని, దళితులను హతమార్చడానికి అగ్ర కులస్తులు చందాలు వేసుకొనే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ప్రకాష్, రాంబాబు మీడియా ద్వారా స్వయానా తెలిపారని గుర్తు చేశారు. కార్యదర్శి మణి, ట్రెజరర్ రమణారెడ్డి, సాంబశివ, రత్నమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులకు దళితులపై చిత్తశుద్ధి ఉంటే పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీలు, ఎస్సీ ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం జరిపి చట్టాలపై, హక్కులపై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు గ్రామములో సమగ్రమైన విచారణ జరిపి దళితుల పైన దాడి చేసి అవమానించిన వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, సూర శ్రీనివాసులు, రామచంద్ర, ఆంజప్ప, 40 మంది బాధితులు పాల్గొన్నారు.

చిత్తూరులో టిడిపి మహిళా కార్యకర్తలు ర్యాలీ

విశాలాంధ్ర-చిత్తూరు: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరు నగరంలో టిడిపి మహిళా కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. నగరంలో కోర్టు వద్ద నుంచి గాంధీ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అమరావతి మహిళలను మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చానల్లో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి చెందుతున్న దాన్ని వైసీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలత, జిల్లా మహిళా టిడిపి అధ్యక్షురాలు అరుణ పలువురు టిడిపి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నూరులో యోగపై అవగాహన

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని అన్నూరు సచివాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఎం విజయ కుమార్ ఆధ్వర్యములో శనివారం యోగ పై సచివాలయం సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగ రోజుకి అర్ధగంట పాటు చేస్తే ఆరోగ్యకరంగా ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల రోజులపాటు యోగేంద్ర కార్యక్రమంగా జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిని అందరు విజయవంతం చేయడానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఆనందప్ప, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాభారత యజ్ఞానికి విరాళం

విశాలాంధ్ర-సోమల: సోమల భారతం మిట్టలో జరిగే మహాభారత యజ్ఞానికి బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరమణ రెడ్డి 50 వేలు రూపాయలు అందించడం జరిగింది. మేటీ మందం కుచెందిన పై మధుసూదన్ నాయుడు 20 వేల రూపాయల విరాళం అందజేశారు. రాష్ట్ర తెలుగు రైతు సంఘ అధికార ప్రతినిధి సోమల సురేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పై సాంబయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ మునీశ్వరరావు ఆధ్వర్యంలో చెక్కును కార్య నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో రఘు, మని నాయుడు, దామోదర్, కృష్ణమూర్తి, చలపతి, గంగాధర్ ఎద్దుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రాలో పాల్గొన్న కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి పట్టణంలో క్రాస్ రోడ్డు జడ్పీ హై స్కూల్ ఎదురుగా, బిఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన యోగ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొని యోగా వల్ల ఆరోగ్య ఉపయోగాలను కురుగొండ్ల రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, రూరల్ పార్టీ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ, రూరల్ మండలాల కమిటీ సభ్యులు, జనసేన పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొనడం జరుగుతుంది.

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన శ్రీధర్ వర్మ

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు శ్రీధర్ ఎలా ఉన్నావ్ అని చిరునవ్వుతో పలకరిస్తూ మీలాంటి నాయకులు పార్టీకి చాలా అవసరం అని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ,తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో యోగా శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని సచివాలయాలలో ప్రతి సచివాలయం పరిధిలో 9 ప్రదేశాలలో అంటే మండలంలో మొత్తం 117 యోగా వేదికలు ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ పురుషోత్తం తెలిపారు. శనివారం గ్రామ స్థాయి యోగా శిక్షకుల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటే యోగా వంటి సాధనం మరొక్కటి లేదన్నారు. ఈ క్రమంలో నే రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి వరకు యోగా వల్ల ఉపయోగాలు అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, ఎమ్ఈఓలు మహేశ్వర రావు, దాము, ఏఓ వనిత, ఏపీఎం పరశురాం హౌసింగ్ ఏఈ పృధ్వి, ఐసీడీఎస్ సూపర్వైజర్ శకుంతల, తధితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిల్పారామంలో ఉచిత యోగా తరగతులు

శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శిల్పారామం నందు జూన్ 15 నుంచి 21 వరకు ఉచితంగా యోగా తరగతులు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ యోగ మాస్టర్లు చలపతి, నవీన్లు తెలిపారు. ప్రజలందరూ ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యోగ చేయడం ద్వారా మానసిక ప్రశాంతి శ్వాస పైన ధ్యాస ఉంటుందని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరు తమ జీవితంలో భాగం చేసుకోవాలని తెలియజేశారు.యోగా తరగతుల సమయాలు: ఉదయం: 6 నుండి 8 గంటల వరకు నిర్వహించబడతాయని, యోగాకు యోగా మ్యాట్స్ ఎవరికి వారే తెచ్చుకోవాలని తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-రేణిగుంట: ప్రతిరోజు యోగా సాధన తో శారీరిక మానసిక ఆరోగ్యం పొందాలని రేణిగుంట మండలం లోని గురవరాజు పల్లి సచివాలయం ఏ.ఎన్.ఎం. జ్యోతి రాణి తెలియజేశారు. శనివారం ఉదయం గురవరాజు పల్లి గ్రామం నందు గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించి అనంతరం యోగా కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశా నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం జ్యోతి రాణి మాట్లాడుతూ మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగేంద్ర 20 25 కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. యోగ గొప్పతనాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు. ఈనెల 21వ తేదీన విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమ వుతున్నదని తెలిపారు. ఇటీవల ప్రతి ఒక్కరికి ఆరోగ్యం పై శ్రద్ధ పెరిగిం దన్నారు. అందుకే ఇప్పుడు రకరకాల ఆరోగ్య డైట్లు పుట్టుక వస్తున్నాయని వీలైనంతవరకు అందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మునికృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాను ప్రకాష్, వెల్ఫేస్టెంట్ సుదాలహరి, అంగన్వాడి టీచర్ పవిత్ర, సంఘమిత్ర గీత, ఆశా కార్యకర్తలు చాముండేశ్వరి, దేవి, లక్ష్మీ తులసి పాల్గొన్నారు.

చౌడేపల్లి తహసీల్దారుగా పార్వతి

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండల తాహశీల్దార్ గా శనివారం పార్వతి బాధ్యతలు స్వీకరించారు. ఈవిడ వి.కోట నుండి చౌడేపల్లికి సాధారణ బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు గాని, మా సిబ్బంది నిర్లక్ష్యం గాని ఉంటే ప్రజలు డైరెక్ట్గా నాతోనే మాట్లాడి వచ్చునని తెలిపారు. నూతన తహసీల్దారుకు సిబ్బంది పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, రెవిన్యూ సహాయకులు పాల్గొన్నారు.

యోగాపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-నాయుడుపేట: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రగా మార్చాలని ముఖ్య ఉద్దేశంతో యోగాంధ్ర అనే మహోత్సవమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో భాగం గానే శనివారం ఉదయం తిరుపతి జిల్లా నాయుడుపేటలో ఉన్న.. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే యోగ పై అవగాహన మరియు శిక్షణని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా యోగ వల్ల వచ్చే ఉపయోగాలు.. నిత్యం యోగా చేయడం వల్ల.. ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మునిరత్నం, జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ మంజుల మేడం, ఉపాధ్యాయులు విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.

జలవనరుల శాఖ సర్కిల్ ఏఈఈల సంఘ అధ్యక్షుడిగా కె.ముని శంకర్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి జలవనరుల శాఖ టిజిపి,జివిఎస్ఎస్ సర్కిల్ సహాయ కార్య నిర్వహణ అధికారుల కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. శనివారం తిరుపతి జల వనరుల శాఖ కార్యాలయంలో ఎన్నికల అధికారిగా ఏ.మదన్ మోహన్ గౌడ్,కన్వీనర్లుగా చందా రెడ్డి సురేష్ లు వ్యవహరించారు వీరి ఆధ్వర్యంలో ప్రెసిడెంట్‌గా కె.ముని శంకర్, ఏఈఈ అసోసియేట్ ప్రెసిడెంట్ గా గురు శేఖర్, వైస్ ప్రెసిడెంట్లు గా పెంచలయ్య,డమరక, జనరల్ సెక్రటరీగా మురళి కృష్ణా రెడ్డి, కోశాధికారిగా గిరీష్,జాయింట్ సెక్రటరీ లుగా సలోమి, ప్రశాంత్, మురళి, రవిశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతన కార్యవర్గ సభ్యులకు సహ ఉద్యోగులు దుశ్శాలువలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ జలవనరుల శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

తీర్థం టిప్పర్ ప్రమాదంపై విచారణ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పంచాయతీలో శనివారం జరిగినటువంటి టిప్పర్ యాక్సిడెంట్ గురించి హైవే అథారిటీ ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వర రావుని వివరణ కోరగా ఆ టిప్పరు వీకోట కుప్పం వారిదని ఆ ప్రమాదానికి తమకు సంబంధం లేదని సమాధానమిచ్చారు, లింకు బస్టాండుకు గాను పనులలో భాగంగా రాళ్ళను తొలగించే విషయమై డిటోనేటర్లు పెట్టి భూమి అదిరే విధంగా పేలుస్తున్నారనే విషయమై వారిని ప్రశ్నించగా రోడ్డు పని పూర్తయినదని ఇకమీదట పేలుళ్లను జరపమని సమాధానమిచ్చారు.

యోగాతో ఆరోగ్య సమస్యలు దూరం

- నగరి డీఎస్పీ సయద్ మహ్మద్ అజీజ్

విశాలాంధ్ర-కార్వేటినగరం: యోగాను రోజువారీ దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రావని నగరి డీఎస్పీ సయద్ మహ్మద్ అజీజ్ తెలిపారు. శనివారం మండలంలోని కృష్ణా పురం జలాశయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న యోగాంధ్ర కార్యక్రమములో భాగంగా సీ.ఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసనాల కార్యక్రమానికి డీఎస్పీ సయద్ మహ్మద్ అజీజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరి డీఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పర్యాటక ప్రాంతమైన కృష్ణాపురం జలాశయం వద్ద యోగాపై అవగాహన కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి రోజు ఒక అరగంట రోజువారి ప్రణాళికలో యోగాను చేస్తే మానసిక ఒత్తిడి తగ్గుతుందని తద్వారా చేసే పనిలో ఆటంకాలు లేకుండా చేసుకోవచ్చన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలలోపు ఎండలో ఉండడం ద్వారా డీ విటమిన్ అందుతుందని, కూరగాయలు వంటివి ఆహారంగా తీసుకోవడం, స్వచ్ఛమైన గాలి పీల్చడం వంటి అలవాట్లతో పాటు యోగాను కూడా చేర్చుకుంటే మరింత ఆరోగ్యంగా ఉంటామని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ హనుమంతప్ప, ఏ ఎస్.ఐ మునికృష్ణ, పోలీస్ సిబ్బంది. పలువురు అధికారులు పాల్గొన్నారు. అలాగే అన్నూరు సచివాలయం ఆవరణంలో కూడా ఎంఈవో విజయకుమార్, వీఆర్వో ఆనందప్ప పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చౌడేపల్లిలో ఆశా కార్యకర్త పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలం లోని 4 ఆశా పోస్టులు దరఖాస్తు చేసుకోవాలని వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు. ఖాళీలకు అప్లికేషన్లు చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమర్పించవలెను. ఖాళీలు ఎ.కొత్తకోట, పెద్దకొండామర్రి, 29 ఎ.చింతమాకుల పల్లి, దిగువపల్లి 4 ఆశా పోస్టుల నియామకాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. అప్లికేషన్ స్వీకరించుటకు ఆఖరి తేది 17 జూన్ 2025 సాయంత్రం 4 గంటల వరకు. అర్హతలు క్రింది విధముగా ఉన్నాయి, స్థానిక కోడలు అయ్యి ఉండాలి,10 వ తరగతి పాస్ అయ్యి ఉండాలి.ఇంటర్ ఆపై చదువుకున్న వారికి ప్రాధాన్యత.వితంతువులు, ఒంటరి మహిళలు అప్లై చేయొచ్చు. ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలో పనిచేసిన, పని చేస్తున్న వారికి ప్రాధాన్యత. తెలుగు వ్రాయ గలిగి, స్వచ్ఛంగా మాట్లాడగలగాలి. 25 నుండి 45 సంవత్సరముల వయస్సు వారై ఉండాలి. తాహశీల్దార్‌చే జారీ చేసిన స్థానిక నివాస పత్రం (నేటివిటీ సర్టిఫికెట్), ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బిపిల్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఓటర్ కార్డు 10వ తరగతి లేదా ఇంటర్ మార్కు లిస్ట్ ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలో పనిచేసిన, పని చేస్తున్న సర్టిఫికెట్ ఐదు ఏళ్ళ లోపు పిల్లలుంటే వాక్సినేషన్ సర్టిఫికెట్,వైవాహిక స్థితి సర్టిఫికెట్, సెల్ఫ్ డిక్లరేషన్ నాలుగు కలర్ ఫోటోలు జతపరిచి స్థానిక హాస్పిటల్లో అప్లై చేయవలసిందిగా కోరారు.

ఘనంగా కుమార్ బిర్లా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తిరుపతి: వ్యాపారవేత్త, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా జన్మదిన వేడుకలు తిరుపతిలో కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పి.సి.రాయల్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. శని వారం స్థానిక గాంధీ రోడ్ లోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ కార్యాలయం నందు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి నాయకులు సామాజి శ్రీనివాస్ హాజరైకేక్ కట్ చేశారు.అనంతరం వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిసి రాయల్ మాట్లాడుతూ తన తండ్రి ఆదిత్య బిర్లా మరణం తరువాత, కుమార్ మంగళం బిర్లా కేవలం 28 సంవత్సరాల వయసులో వ్యాపారాన్ని చేపట్టాల్సి వచ్చిందని కానీ క్లిష్ట పరిస్థితులలో కూడా, కుమార్ మంగళం బిర్లా వ్యాపారాన్ని బలోపేతం చేయడానికి,ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి కృషి చేశారని కొనియాడారు.ఆయన 30 సంవత్సరాల పదవీకాలంలో, ఆదిత్య బిర్లా గ్రూప్ టర్నోవర్ 30 రెట్లు పెరిగిందని ఈ కాలంలో గ్రూప్ దేశీయంగా, ప్రపంచవ్యాప్తంగా 60 కి పైగా కొనుగోళ్లను పూర్తి చేసింది. ఇది ఏ భారతీయ వ్యాపార సమూహం చేసిన అత్యధిక కొనుగోలని ప్రస్తుతం ఆదిత్య బిర్లా గ్రూప్ వ్యాపారం ఆరు ఖండాల్లోని 41 దేశాలలో విస్తరించిందని, ఈ గ్రూప్ టర్నోవర్ దాదాపు 65 బిలియన్ డాలర్లు. అదే సమయంలో గ్రూప్‌లోని అన్ని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్ 100 బిలియన్ డాలర్లకు పైగా ఉందన్నారు.కుమార్ మంగళం బిర్లా కు 2023లో ఆయనకు భారతదేశపు మూడవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మభూషణ్ లభించింది అని గుర్తు చేశారు. 2021లో వ్యాపార పరివర్తన కోసం టి ఐ ఈ గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డును అందుకున్న మొదటి భారతీయ పారిశ్రామికవేత్త కూడా ఆయన. అలాగే 2019లో బిర్లా ఏ బి ఎల్ ఎఫ్ గ్లోబల్ ఆసియన్ అవార్డును కూడా అందుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్ రెడ్డి, ఆ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల ఇంట పండుగ వాతావరణం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు నియోజకవర్గం లోని పేదల ఇంట పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం నగదును జమ చేసింది. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటూ ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరు పిల్లలుంటే 26 వేలు, ముగ్గురు పిల్లలకు 39వేలు, నలుగురు ఉన్నట్లయితే 52 వేలు, ఒక్కరుంటే 13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ కాబడింది. పాఠశాలలు ప్రారంభమైన రోజే తల్లుల ఖాతాల్లో నగదు జమ కావడంతో చాలా చోట్ల సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ చిత్రపటాలతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు స్థానిక ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించి పూలు చల్లి తమ హర్షం వ్యక్తం చేశారు. పలమనేరు పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పింది చేశారంటూ కూటమినేతలకు పలువురు విద్యార్థుల తల్లులు జేజేలు పలికారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని సీడీ కండిగ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆకుల సుబ్రహ్మణ్యం 19వ వర్ధంతి సందర్భంగా శనివారం కుమారులు కుమార్తెలు సిడి కండిగసర్పంచ్ ఆకుల మంగమ్మ, ఆకుల గోపి ఆధ్వర్యంలో రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానము పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీకేఎంపేట పంచాయతీకి 35 సంవత్సరాలుగా అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ముని మందడి, ఆకుల గిరి, ఆకుల చైతన్య, నాగరాజు వృద్ధులు పాల్గొన్నారు.

నీట్‌లో డాక్టర్స్ మెడికల్ అకాడమీ ప్రతిభ

విశాలాంధ్ర-తిరుపతి: ఎన్ టీఏ శనివారం ప్రకటించిన జాతీయ స్థాయి నీట్ - 2025 ఫలితాలలో డాక్టర్స్ మెడికల్ అకాడమి విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటారని ఆ కళాశాల చెర్మన్ బివి.కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి డాక్టర్స్ మెడికల్ అకాడమీలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2025 విద్యాసంవత్సరాలలో తమ అకాడమీ నుంచి 60 మంది పైగా ఎంబిబిఎస్ సీట్లు సాధించబోయే విద్యార్థులను అభినందించినట్లు తెలిపారు. బై.పి.సి.చదివిన మా విద్యార్థులు నీట్ పి.తన్మయి 80వ ర్యాంకు, గణేష్ బాబు 232, బి.వెంకట వరప్రసాద్ దోహిత్ 371, సి. ఈస్తర్ రాణి 1147, కె.హర్షవర్ధన్ రెడ్డి 1874, యం. గణేష్ నాయక్ 3231, వై. సాయి శ్రీ రావు 4774వ ర్యాంకు సాధించారన్నారు. 10000 ర్యాంకు లోగా 15 మంది, 15000 ర్యాంకు లోగా 27 మంది, 20000 ర్యాంకులోగా 38 మంది, సుమారుగా 60 మంది పైగా విద్యార్థులు వివిధ క్యాటగిరిలలో మెడికల్ సీట్లు సాధిస్తారని చైర్మెన్ తెలిపారు. ఈ విజయం సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కళాశాల చైర్మెన్ బి.వి.కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ కె.రహీమ్, వైస్ చైర్మెన్ పార్థీవ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చికాపల్లంలో చిన్నారి పై వీధికుక్కల దాడి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలం లోని పచ్చికాపల్లం తిరుపతి రోడ్డు పరిధిలో ఓ చిన్నారి పై వీధికుక్కలు దాడికి ప్రత్నించాయి.పేట వైపునుంచి పచ్చికాపల్లం కు నడచి వస్తుండగా వీధికుక్కలు గుంపుగా ఒక్కసారిగా దాడికి ప్రయత్నించగా స్థానికులు అప్రమత్తమై కుక్కల నుంచి చిన్నారిని కాపాడారు. మండల పరిధిలో కుక్కలు విపరీతంగా పెరిగి దాడులకు పాల్పడుతున్నాయి.వాహనాలను సైతం వెంబడించి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.గ్రామాల్లో కుక్కలను అదుపు చెయ్యాల్సిన పంచాయతీ అధికారులు పట్టపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వెదురుకుప్పం మండల పరిధిలో ఏడాదికి సుమారు 800 మంది కుక్కకాటుకు గురవుతుంటే అధికార యంత్రాంగం కుక్కల నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బైరెడ్డిపల్లిలో యోగాంధ్ర

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని మోడల్ ప్రాథమిక పాఠశాల నందు శనివారం ఉదయం యోగా తరగతులను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వివిధప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది సచివాలయ సిబ్బంది భారతి మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ ఎంఎస్ ప్రసన్న కుమార్ వీఆర్వోలు రాజేష్ భరణి ఏవిఆర్ఓ శీను మాజీ విఆర్ఓ కిట్టు గౌడు తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు మున్సిపల్ పార్కులో యోగాంధ్ర

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరులోని వైఎస్ఆర్ తుడా మున్సిపల్ పార్క్ వద్ద శనివారం నిర్వహించిన యోగా రిహార్సల్ విజయవంతం అయిందని మున్సిపల్ కమిషనర్ యం.మంజునాథ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 34 మంది భక్తులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభారాణి, హెడ్ నర్స్ సావిత్రి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది..!

- దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..?
- భూములు కొట్టేయడానికి ఆలయాలు ధ్వంసం చేస్తారా..?
- అసలైన దోషులను వదిలేయడం దేనికి సంకేతం..?
- ఆలయాల విధ్వంసంపై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో మాఫియా రాజ్యమేలుతోంది. మట్టి మాఫియా,ఇసుక మాఫియా,లిక్కర్ మాఫియా బరితెగించింది. దేవాలయాలను ధ్వంసం చేయడం సనాతన ధర్మమా..? భూములు కొట్టేయడానికే కదా ఆలయాలు ధ్వంసం చేస్తోంది.. ఆలయాల విధ్వంసంలో అసలైన దోషులను వదిలేయడం దేనికి సంకేతం.. అంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఫైర్ అయ్యారు. తిరుచానూరు పంచాయతీ దామినేడు గ్రామం సమీపంలోని పురాతన కాలం నాటి నాగాలమ్మ ఆలయాన్ని టీడీపీకి చెందిన క్రిష్ణమూర్తినాయుడు, ఆయన అనుచరులు అర్ధరాత్రి ధ్వంసం చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధ్వంసం చేసిన ఆలయం వద్ద నిరసనకు దిగారు. ఆ గ్రామస్తులకు మద్దతుగా వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నిలబడి ఆలయాల విధ్వంసంపై మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజలు ఎందుకు ఓట్లు వేశామా..? అని బాధపడే పరిస్థితికి తీసుకువచ్చారని ఆరోపించారు. మొన్న తిరుచానూరు పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు వారాహి అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేస్తే ఆయనపై కేసులు పెట్టి అరెస్టు చేయకుండా వదిలేయడం,సంబంధం లేని వ్యక్తులను కేసులో పెట్టి అరెస్టు చూపించడం ఎంత వరకు న్యాయం..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్టుగా అధికారులు, అధికార పార్టీ నేతలు ప్రజల ఆస్తులను దోచేస్తున్నారని విమర్శించారు.

అధికారులకు తెలిసే జరుగుతోంది

ఆలయాలు విధ్వంసం మండల స్థాయిలో వున్న అధికారులకు అన్నీ తెలిసే జరుగుతోందన్న అనుమానం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వ్యక్తం చేశారు. తిరుపతి రూరల్ తహశీల్దారు,డిప్యూటీ తహశీల్దారు మోహన్‌లు అక్రమార్కులకు వంతపాడుతూ ఆలయాల విధ్వంసంకు సహకరించి వుంటారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మనుషులకే కాదు దేవాలయాలకు కూడా రక్షణ కరువైందన్నారు.వారాహి అమ్మవారి భక్తుడునని, సనాతన ధర్మం కాపాడుతానంటూ జనంలోకి వచ్చిన పవన్ కల్యాణ్ ఇంత జరుగుతుంటే ఏమయ్యారని ప్రశ్నించారు.ఒక్క మాటలో చెప్పాలంటే ప్రశాంతంగా వున్న చంద్రగిరి నియోజకవర్గంను ఒక ఏడాదికే మాఫియాలకు అడ్డాగా మార్చేశారన్నారు. అమ్మవారి సన్నిధిలో ఆలయాలపై దాడులు జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఎక్కడ దాక్కున్నారు..? అని ప్రశ్నించారు.ఆలయాల విధ్వంసంలో ఆయన పాత్రలేదనుకుంటే ఆయన ప్రధాన అనుచరుడిని పోలీసులకు అప్పగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతుంటే పోలీసులు స్పందించకపోవడం దారుణమని, విధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో బాధితులతో కలసి కలెక్టర్ కార్యాలయం,ఎస్పీ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

నామినేటెడ్ పదవులు పొందిన స్థానిక నాయకులకు సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఏ.పి.హాండీ క్రాఫ్ట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పి. హరిప్రసాద్, ఏ.పి.అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పూకా విజయ కుమార్ మరియు ఏ.పి. యాదవ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అయిన జి. నరసింహ యాదవ్ హామీ ఇచ్చారు. స్థానిక యల్ ఐ సి రోడ్ లోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శనివారం ఉదయం సంఘం తిరుపతి నగర శాఖ అధ్యక్షుడు కె.ఆర్. శంకర్ ఆధ్వర్యంలో సంఘం నెలవారీ సమావేశం జరిగింది. సమావేశం సందర్భంగా ఇటీవల నామినేటెడ్ పదవులు పొందిన స్థానిక నాయకుల ను సంఘం సభ్యులు సన్మానించుకొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సి. వెంకటేశ్వర్లు శెట్టి మాట్లాడుతూ ఇన్కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయడానికి ట్రెజరీ నుండి ఫార్మ్ 16, పొందాలని, సంఘం భవనం లో చార్టెడ్ అకౌంటెంట్ ఒకరు అందుబాటులో ఉంటారని తెలిపారు. కార్య క్రమంలో కోశాధికారి మునిక్రిష్ణయ్య, వైస్ ప్రెసిడెంట్ టీ రమణ, సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి టీ .సిద్దయ్య, జాయింట్ ఉపాధ్యక్షులు టీ.గోపాల్. కార్య నిర్వాహక సభ్యులు, రమణ ,పాపయ్య, టీ.జయలక్ష్మి, అల్లా భక్ష్, భాగ్యలక్ష్మి, మెహరున్నీబీ పలువురు విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

నీట్ ఫలితాలలో తిరుపతి ఆకాష్ ముందంజ

విశాలాంధ్ర-తిరుపతి: వైద్య కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులకు నిర్వహించే జాతీయ స్థాయి పరీక్ష నీట్ 2025 ఫలితాలలో తిరుపతికి చెందిన పలువురు ఆకాష్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. ఈ మేరకు సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్, ఏరియా సేల్స్ హెడ్ మోడెమ్ నరసింహులు, ఏరియా ఆపరేషన్ హెడ్ అర్జున్ వద్దే మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయిలో 2, 3, 5, 9, 10 ర్యాంకులను వరుసగా కైవసం చేసుకోగలిగినట్టు పేర్కొన్నారు. ప్రతి ఏటా నీట్ లో ఉత్తమ ఫలితాలను సాధించడంలో ఆకాష్ విద్యాసంస్థల ముందంజలో ఉంటాయని పేర్కొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు తమ ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ తిరుపతి నుంచి సుమారు 300 మంది శిక్షణ పొందగా 50 మంది వరకు ఉత్తమ ర్యాంకులు సాధించి మెడికల్ సీట్స్ పొందేందుకు అర్హత సాధించినట్టు పేర్కొన్నారు. 1000 లోపు ర్యాంకులు 9 మంది తమ విద్యార్థులు సాధించారని తెలిపారు. ఆకాష్ విద్యాసంస్థల ద్వారా ఉత్తమ ర్యాంకులు సాధించిన వైష్ణవి, లోహిత్ వర్మ, వెంకటాదిత్య, టి లహరి, పార్థకీర్తి, మణికంఠ, రోహిణి, మానస, శ్రీజ నాయుడు లను ఈ సందర్భంగా ఘనంగా అభినందిస్తూ వారికి మెమెంటోల్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆకాష్ విద్యాసంస్థల చీఫ్ అకాడమిక్ అండ్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా మాట్లాతూ తెలుగు రాష్ట్రాల నుంచి అల్ ఇండియా రాంక్ 297 కే నిఖిల్ సాయి, 479 ఎం కునాల్, 557 రుత్విక్ జోషి, 620 తేజేశ్వర్ కృష్ణ మూర్తి సాధించారని పేర్కొన్నారు. ఈ అభినందన సభలో సంస్థ ఫ్యాకల్టీ సభ్యులు, అడ్మిన్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అడిగోపుల వెంకటరత్నం ప్రతిభా పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర-తిరుపతి: అడిగోపుల ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు, కుటుంబ సభ్యులు ఈ అవార్డులను ఏర్పాటు చేశారు. సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన రావెల సాంబశివరావు, సాహితీ పరిశోధకులు జి.రమేష్ బాబులకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్వీ యూనివర్సిటీ వి.సి. ప్రొ. అప్పారావు, ద్రావిడ యూనివర్సిటీ మాజీ వి.సి. ఇ.సత్యనారాయణ పురస్కారాలను ప్రదానం చేశారు. అడిగోపులవారు రాసిన అక్షరాలు మొలకెత్తుతూనే ఉంటాయి పుస్తక ఆవిష్కరణ జరిగింది. ప్రొ. పి.సి.వెంకటేశ్వర్లు పుస్తక సమీక్ష చేశారు. అడిగోపుల సాహిత్యం నేటి సమాజానికి చాలా అవసరం అని ఎస్వీయు వి.సి. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారపు నాగార్జున, సాకం నాగరాజు, బీరం సుందరరావు, ప్రొ. పి.మురళి, మల్లేశ్వరరావు, సాహిత్య ప్రముఖులు విశేషంగా పాల్గొన్నారు.

మామిడి రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

– మామిడి రైతులకు భరోసా

విశాలాంధ్ర – గుడిపాల: గుడిపాల మండలంలో ఈ శనివారం వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు పర్యటించారు. పర్యటనలో భాగంగా మామిడి రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మామిడి గుజ్జు పరిశ్రమ ఫుడ్ అండ్ యిన్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మామిడి గుజ్జు పరిశ్రమలు ప్రస్తుతం ఎక్స్‌పోర్ట్ లోపంతో నష్టాల్లో నడుస్తున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించిన రూ.8 మద్దతు ధరలో రూ.4ను సబ్సిడీగా ప్రభుత్వం చెల్లిస్తుందని మొత్తం 12 రూపాయలుగా రైతులకు చెల్లించబడుతుందని వెల్లడించారు. అదేవిధంగా, రైతులు కూడా గుజ్జు పరిశ్రమలతో సమన్వయం పాటిస్తూ పూర్తిగా పక్వమైన మామిడిపండ్లనే విక్రయించాలని సూచించారు. పంట కాలం ముగిసేంత వరకు గుజ్జు పరిశ్రమలు కొనుగోలు చేస్తాయని పేర్కొంటూ, రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు ప్రతి రైతు ఆధార్ కార్డు, భూమి పాస్‌బుక్ జిరాక్స్, బ్యాంక్ ఖాతా వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు తప్పక ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, వ్యవసాయ శాఖ అధికారులు, గుడిపాల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చలి చీమల సుబ్రహ్మణ్యం నాయుడు, నాయకులు బాలాజీ నాయుడు, అనిల్ చౌదరి, తుమ్మల సాంబశివ నాయుడు, కూటమి పార్టీ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నృత్యాలు అదరహో

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : తిరుచానూరు శిల్పారామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుని అదరహో అనిపించాయి. అక్షర వేదసి ట్యూషన్ సెంటర్, నారాయణ పురం, తిరుపతి. డ్యాన్స్ మాస్టర్లు గీతాంజలి, కార్తిక్ నాయక్, లు చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహా గణపతి అంటూ సాగే ఈ పాటతో మొదలై హూల హూప్, కోయిలారే, కాలేజీ పాప, బృందావనం, రారా రావయ్య, లాలగూడ, పుష్ప గంగోరే, పల్సర్ బైక్ తదితర పాటలకు చిన్నారి కళాకారులు చేసి నృత్యం సందర్శకులను ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పర్యవేక్షించారు. అనంతరం కళాకారులను సత్కరించి సర్టిఫికెట్లు జ్ఞాపికలను అందజేశారు.

అందుబాటులోకి రూ.500 ప్రత్యేక క్యూలైన్

సులువుగా అంతరాలయ దర్శనం

టిక్కెట్ల విక్రయాల జోరు దళారుల ఆటలు కట్టు

పెరుగుతున్న ముక్కంటి ఆదాయం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: ఎప్పుడో అంతరాలయ దర్శనానికి ప్రత్యేక టిక్కెట్టును తీసుకొచ్చినా భక్తులకు అందుబాటులో లేదనే చెప్పవచ్చు. ఈ టిక్కెట్టు కొనుగోలు చేసినా దర్శనంలో ప్రత్యేకత కనిపించేది కాదు. ప్రస్తుతం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముక్కంటి ఆలయంలో తీసుకొచ్చిన పలు సంస్కరణల ఫలితంగా రూ. 500 అంతరాయ దర్శనం ప్రత్యేకంగా మారింది. ఈ దర్శనం కోసం ఇప్పుడు భక్తులు అసక్తి చూపే పరిస్థితి నేపథ్యంలో టిక్కెట్ల విక్రయాల జోరు కొనసాగు తోంది. ఫలితంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ఆదాయం రోజు రోజుకు పెరుగుతోంది. సర్వదర్శనం తోపాటు రూ. 50, రూ. 200లు టిక్కెట్ల ద్వారా భక్తులకు స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శనం కల్పిస్తున్నారు. ఈ రెండు ప్రత్యేక టిక్కెట్లను కొనుగోలు చేసినా భక్తులకు అంతరాలయ దర్శనం ఉండేది కాదు. కేవలం వీఐపీలు, వీవీఐపీలకు మాత్రం అంతరాలయ దర్శన సౌకర్యం ఉండేది. ఇదే అదునుగా దళారులు రెచ్చిపోయారు. అంతరాలయ దర్శనం పేరుతో భక్తులను నిలువునా దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. ఈ దర్శనానికి రెండు నుంచి మూడు వేలు, రద్దీ సమయాల్లో ఆ ధరను రెట్టింపుగా వసూలు చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోపాటు స్థానికంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆలయ పరిపాలనా వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తొలి నుంచి ప్రక్షాలన ద్వారా నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దళారుల ఆటలకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు చేపట్టి సత్ఫలి తాలు సాధించారు. కానీ అలవాటు పడిన ప్రాణాలు అడ్డదారుల్లో ఆలయంలోని తమకు అనుకూలమైన కొంత మంది ద్వారా మళ్లీ ప్రవేశించడం మొదలు పెట్టారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఆలయ పాలక మండలి అంతరాలయ దర్శనానికి ప్రత్యేకంగా రూ.500ల టిక్కెట్టును తీసుకొచ్చేలా తీర్మానం చేశారు. కానీ అమలులోకి వచ్చే సరికి ప్రత్యేకత కనిపించక పొగ విమర్శలకు నిలయంగా మారింది. అప్పుడిదే అడ్డదారుల్లో దర్శనాలు చేయించే దళారులకు అవకాశంగా మారింది. టిక్కెట్లు తీసుకుని క్యూలైన్ల ద్వారా వెళ్తున్న భక్తులు దళారుల అడ్డదారి దర్శనాలు చూసి ఏమిటిది శివయ్య అంటూ నిట్టూర్చే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముక్కంటి ఆలయ పలు సంస్కరణల్లో భాగంగా రూ.500ల టిక్కెట్టుపై అంతరాలయ దర్శనానికి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో చకచకా గురుదక్షిణామూర్తి సన్నిది అనుకుని ఉండే ద్వారం ద్వారా క్యూలైన్ ను ఏర్పాటు చేశారు. తొలుత స్వామి గర్భాలయం చేరుకునే భక్తులకు అంతరాలయ దర్శనం సులువుగా అవుతోంది. తర్వాత ఈ టిక్కెట్టు ద్వారా జ్ఞానప్రసూనాంబ అమ్మవారి అంతరాలయ దర్శనం కల్పిస్తున్నారు. ఈ దర్శనం చేసుకునే భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే రూ. 50, రూ. 200ల టిక్కెట్ల ద్వారా వచ్చే భక్తులకు క్యూలైన్లలో ఎటువంటి అంతరాయం లేకుండా దర్శనమయ్యేలా కూడా ఏర్పాటు చేశారు. దీంతో భక్తుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఇక పీఆర్వో కార్యాలయం ద్వారా అంతరాలయ దర్శనం టిక్కెట్లు రోజుకు ఆరు వందలకుపైగా విక్రయాలు సాగుతున్నాయి. రద్దీ సమయాల్లో ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. దీంతో ఆలయ రోజు వారి ఆదాయం పెరుగుతూ వస్తోంది. దాదాపుగా దళారుల అడ్డదారి దర్శనాలకు బ్రేక్ పడింది. మిగిలిన కొంత మంది పలుకుబడి కలిగిన దళారులను కూడా కట్టడి చేయడానికి నిఘా ఉంచారు. మొత్తం మీద ముక్కంటి భక్తుల సౌకర్యాలకు ఆలయంలో ప్రాధాన్యం కల్పిస్తూ తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న నూతన సంస్కరణల ఫలితం ఆలయ ఆదాయం పెరగడంతోపాటు ఇటు స్థానిక భక్తుల నుండి అటు సుధీర ప్రాంతాల భక్తజనుల నుంచి ప్రశంసలకు దారితీస్తోంది.

మంత్రి అచ్చం నాయుడుకి ఘనస్వాగతం

విశాలాంధ్ర – పూతలపట్టు : చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి రేణిగుంట విమానాశ్రయము వద్ద ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మరియు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అచ్చం నాయుడు కి పుష్పగుచ్చం అందజేస్తూ సాధారణంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి తో పాటుగా రోడ్ మార్గము ద్వారా చిత్తూరుకు బయలుదేరారు.

బాక్సింగ్ క్రీడాకారుడికి శాప్ ఛైర్మన్ అభినందన

విశాలాంధ్ర – తిరుపతి: తిరుపతికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు వై.ముఖేష్ సాయి శాప్ ఛైర్మన్ రవినాయుడుని శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖేష్ సాయి మాట్లాడుతూ ఇటీవల జరిగిన 7వ యూత్ మెన్ అండ్ ఉమెన్ స్టేట్ ఛాంపియన్‌షిప్ లో బ్రాంజ్ మెడల్, రికార్డ్ ఓపెన్ టాలెంట్ హంట్ బాక్సింగ్ ప్రోగ్రామ్ జూనియర్స్ విభాగంలో ఏపీ తరుపున తలపడి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు క్రీడాకారుడని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ప్రోత్సహించారు.

శ్రీ కాణిపాక ఆలయానికి వెండి దీపం, ప్రసాదం పాత్రలు విరాళం

విశాలాంధ్ర – పూతలపట్టు : శ్రీ కాణిపాక వినాయక స్వామి వారికి తిరుచానూరు చెందిన భీమవరం చంద్రశేఖర్ మరియు వారి కుటుంబ సభ్యులు వెండి దీపం ప్రసాదం పాత్రలు విరా ళంగా ఇవ్వడం జరిగినది. దాని విలువ సుమారు 5 లక్షల వరకు ఉంటుంది. వారికి ఆలయ ఈవో దగ్గరుండి దర్శనం వేద ఆశీర్వచనం మరియు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది.

పేరూరు చెరువుకు నీరు వచ్చే దారేదీ..?

విశాలాంధ్ర–తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం కూడలి నుంచి జరుగుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల్లో స్వర్ణముఖి నుంచి పేరూరు చెరువుకు నీరు వచ్చే కాలువను పూడ్చివేస్తున్నారు.అయితే వరద కాలువను పూడ్చివేసి దానిపై అక్కడక్కడ వంతెనలను నిర్మిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.అసలు పేరూరు చెరువుకు నీరు వచ్చే దారేదీ..అంటూ చెరువు ఆయకట్టుదారులు ప్రశ్నిస్తున్నారు. ఎంతో కాలంగా స్వర్ణముఖి నది నుంచి వరద నీటిని పేరూరు చెరువుకు తీసుకువచ్చే కాలువను జాతీయ రహదారికి ఇరువై పులా పూడ్చివేసి ఆ కలువలపై వంతెనలను ఎందుకు కడుతున్నారో అర్థం కావడం లేదని స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాక చెరువుకు నీరు తీసుకువచ్చే వరదకాలు వను పూడ్చివేసిన అధికారులు ఆ కాలువను ఎక్కడ నుంచి ఎక్కడి వరకు తీసుకువస్తారో..? పట్టా భూముల్లో రైతులు అందుకు అంగీకరిస్తారా..? అన్న అనుమానాలను పేరూరు వాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పేరూరు చెరువుకు నీరు రాకుండా చేస్తే నేషనల్ హైవే అథారిటీ వారిపై గ్రీన్‌ట్రిబ్యూనల్‌లో కేసులు వేస్తామని,చెరువుకు చేరాల్సిన నీటికి ఆటంకం కలిగించకుండా రహదారి విస్తరణ చేసుకుంటే తమకు అభ్యంతరం లేదంటూ ఆయకట్టు దారులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు హైవే అథారిటీ వారికి వినతి పత్రాలు సమర్పించినా సరే కాలువను ఎక్కడ నిర్మిస్తారో చెప్పకుండా వున్న కాలువను పూడ్చివేయడం వల్ల భవిష్యత్తులో పేరూరు చెరువుకు చుక్క నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని ఆయకట్టు దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డిలు శుక్రవారం తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్ ను కలసి వినతి పత్రం అందించారు.ఆయన కూడా ఆ విషయాన్ని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కాలువలు దెబ్బతినకుండా చూస్తామని హామీ ఇచ్చారు.